# సాక్షి అనకాపల్లి

7

ఆదివారం । 9 । జూలై । 2023




# జోహార్ వైఎస్సార్

**దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మహనేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి.. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పలు చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు.. పేదలకు దుస్తులు, నిత్యావసర సరకులు.. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో అన్నదానాలు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.**



అనకాపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ



దేవరాపల్లి మండలం తెనుగుపూడిలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



ఎస్ఈజెడ్ కాలనీలో సుబ్బారెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎంపీ సత్యవతి, చిత్రంలో మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే కన్నబాబురాజు



చోడవరంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

**అనకాపల్లి టౌన్:** దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మన దేశంలోనే కాకుండా అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ సహా ప్రపంచ దేశాల్లో నివసించే తెలుగు ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. పూడిమడక జంక్షన్‌లోని దివంగత రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఎంపీ సత్యవతిలతో కలిసి మంత్రి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ పేరు చెప్పగానే దేశవ్యాప్తంగా ముందుగా గుర్తుకు వచ్చేది ఆరోగ్యశ్రీ పథకమని, 108, రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు సొంత గృహాలు వంటి అనేక సంక్షేమ పథకాలతో ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. తండ్రి ఆశయాలను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మన్ననలు అందుకుంటున్నారని అన్నారు. ఎంపీ బి.వి.సత్యవతి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును తీసుకువచ్చిన ఘనత రాజన్నకే దక్కుతుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని సీఎంను చేసుకొని.. రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, నిరుపేదలకు వస్త్రాలు అందజేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు కాండ్రేగుల విష్ణుమూర్తి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరాహ సత్యవతి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పాల్గొన్నారు. స్థానిక రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నివాళులర్పించారు.

### సెజ్‌ల రాకతో మారిన ముఖచిత్రం

**అచ్యుతాపురం (అనకాపల్లి):** వైఎస్సార్ హయాంలో అచ్యుతాపురం సెజ్ ఏర్పడిందని, దీంతో ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోయిందని వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. అచ్యుతాపురం మండలంలోని ఎస్ఈజెడ్ కాలనీలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ స్థానికులకు 75 శాతం ఉద్యోగాల కల్పన సీఎం జగన్ వల్లే సాధ్యమయిందన్నారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ రూ.50 కోట్లతో సెజ్‌లో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం జరగనుందని తెలిపారు. ఎమ్మెల్యే కన్నబాబురాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి పావురాలను ఎగురవేశారు. నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీపీలు కోన బుజ్జి, మళ్ల జయలక్ష్మి, బోదెపు గోవింద, జెడ్పీటీసీ సభ్యుడు లాలం రాంబాబు, సోమి సత్యనారాయణ, నాగరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు దేశంశెట్టి శంకర్ రావు, ఆడారి అచ్చింనాయుడు పాల్గొన్నారు.

### ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు దేవరాపల్లి మండలం తెనుగుపూడిలో వైఎస్సార్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంక్షేమాభివృద్ధి పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారన్నారు.

- చోడవరంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ 500మంది మహిళలకు చీరలు అందజేశారు. 30 పడకల ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.
- నర్సీపట్నంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పదిమంది వికలాంగులకు ట్రైమోటార్ సైకిళ్లు అందజేశారు.
- నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల్లో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పాల్గొన్నారు. సారిపల్లిపాలెంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కోటవురట్ల మండలం కైలాసపురంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొన్నారు.

# అన్నదాతల ఆత్మబంధువు రాజన్న

- డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు
- ఉచిత పంటల బీమా చెక్కు పంపిణీ
- మాడుగులలో అగ్రి ల్యాబ్ ప్రారంభం



ఉచిత పంటల బీమా చెక్కును రైతులకు అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

**మాడుగుల రూరల్:** వ్యవసాయం అంటే పండగ అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని మాడుగుల టీటీడీ కల్యాణ మండపంలో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్యాలనాయుడు.. కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టితో కలిసి 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల బీమా పరిహారం రైతులకు అందజేశారు. యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన 515 మంది రైతులకు 486.59 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి రూ.38.97 లక్షల బీమా చెక్కును అందజేశారు. కౌలు రైతులకు సీసీఆర్ కార్డులు, ఇతర రైతులకు అపరాల మినీ కిట్లు పంపిణీ చేశారు. కల్యాణ మండపం పక్కన రూ.79 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు మాట్లాడుతూ అగ్రి ల్యాబ్‌లో పశువులకు రక్త పరీక్షలు, పేడ పరీక్షలు, పాలు పరీక్షలు జరుపుతారన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు నాణ్యత నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల చెంతకే విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను అందిస్తున్నారన్నారు. కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి మాట్లాడుతూ అగ్రి ల్యాబ్‌ల వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. జిల్లా వ్యవసాయాధికారి బి.మోహన్‌రావు అధ్యక్షత వహించారు. జిల్లా ఉద్యానవనశాఖాధికారి జి.ప్రభాకర్‌రావు, జిల్లా పశువైద్యాధికారి బి.ప్రసాదరావు, నర్సీపట్నం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు టి.శ్రీదేవి, ఎంపీపీ వి.రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, స్థానిక సర్పంచ్ యడ్ల కళావతి, చీడికాడ ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు లాలం శారద, వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఎకరాలు.. 300 లగ్జరీ విల్లాలు



లగ్జరీ విల్లా నమూనా

- భీమిలి మండలం అన్నవరం తీరంలో ఒబెరాయ్ విలాస్ రిసార్ట్
- రూ.350 కోట్ల ప్రాజెక్టుతో 5,500 మంది ఉపాధి అవకాశాలు
- వర్చువల్ విధానంలో నేడు 'ఒబెరాయ్'కు సీఎం జగన్ శంకుస్థాపన
- జీఐఎస్-2023 ఒప్పందాల్లో విశాఖలో తొలి ప్రాజెక్టుకు శ్రీకారం

**సాక్షి, విశాఖపట్నం :** పర్యాటక రంగంలో పరుగులు పెడుతున్న విశాఖ వైపు దిగ్గజ సంస్థలు అడుగులు వేస్తున్నాయి. హోటల్స్ రంగంలో దిగ్గజమైన ఒబెరాయ్ సంస్థ విశాఖలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు శ్రీకారం చుడుతోంది. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023లో జరిగిన ఒప్పందంలో భాగంగా భీమిలి మండలం అన్నవరం సమీపంలో 40 ఎకరాల్లో రూ.350 కోట్ల వ్యయంతో సెవెన్‌స్టార్ లగ్జరీ విల్లాలు, రెస్టారెంట్స్ తదితర సౌకర్యాలున్న ప్రాజెక్టు శంకుస్థాపనకు రంగం సిద్ధం చేసింది. ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 5,500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలగనుంది.

### అన్నవరంలో సెవెన్‌స్టార్ లగ్జరీ విల్లాలు

భీమిలి మండలం అన్నవరం సముద్ర తీరం సమీపంలో పర్యాటక శాఖకు సంబంధించి సర్వే నెంబర్ 108లో ఉన్న 40 ఎకరాల భూమిని లీజు పద్ధతిలో ఒబెరాయ్‌కు అప్పగించారు. ఇక్కడ సెవెన్‌స్టార్ లగ్జరీ విల్లాలు, రెస్టారెంట్స్ నిర్మించాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికి సంబంధించిన డీపీఆర్ కూడా తయారు చేసింది. ఇక్కడ కళ్లు మిరుమిట్లు గొలిపేలా 300 ఇండిపెండెంట్ విల్లాలు, రెస్టారెంట్స్, ఫైన్ డైనింగ్, 24 గంటల కాఫీషాప్, కాన్ఫరెన్స్ ఫెసిలిటీ, బాంక్వెట్ హాల్, బార్ అండ్ లాంజ్, లాబీ, గెస్ట్ రిసెప్షన్ ఏరియా స్విమ్మింగ్ పూల్, ఫిట్‌నెస్ సెంటర్, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ స్పా, సావనీర్ షాపులు, ఓపెన్ లాన్స్, పార్టీ ఏరియాతో పాటు మరిన్ని లగ్జరీ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానుంది.

భారత్‌కు చెందిన ఒబెరాయ్ గ్రూప్ 5 స్టార్ లేదా 7 స్టార్ హోటల్స్ రంగంలో అగ్రగామిగా వెలుగొందుతోంది. ఐదు దేశాల్లోని 20కిపైగా నగరాల్లో హోటల్స్‌ను, 2 క్రూయిజ్ షిప్‌లను నిర్వహిస్తోంది. భారత్‌లో ముంబై, గుర్‌గావ్, చెన్నై, భువనేశ్వర్, కొచ్చి, ఆగ్రా, జైపూర్, ఉదయ్‌పూర్, హైదరాబాద్ నగరాల్లో మాత్రమే హోటల్స్‌ను నడుపుతోంది. తాజాగా విశాఖలో తన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సన్నద్ధమవుతోంది.

## ఎంపీటీసీ పెద్ద మనసు



అప్పారావుకు నగదు అందిస్తున్న దేవా

రావికమతం: కొత్తకోట ఎంపీటీసీ-2 పూడిదేవ ఈ నెల 4న నగదు డ్రా చేసేందుకు స్థానిక ఏటీఎంకు వెళ్లగా అక్కడ ఆయనకు రూ. 5 వేల నగదు కనిపించింది. దానిని భద్రపరిచిన ఆయన నగదు తన వద్ద ఉందని బాధితులు తన వద్దకు వస్తే నగదు ఇచ్చేస్తానని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసిన చెక్కా అప్పారావు ఆ మొత్తం తనదేనని తగిన ఆధారాలు చూపుతూ దేవను శనివారం కలవగా వివరాలు పరిశీలించి నగదును అప్పారావుకు అందించారు.



# జగనన్నతోనే పేదల సొంతింటి కల సాకారం

- ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్
- యలమంచిలిలో టిడ్కో గృహాల సముదాయంలో మొక్కలు నాటిన చైర్మన్
- మహానేత వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం



టిడ్కో గృహాల వద్ద రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు, చిత్రంలో ప్రసన్నకుమార్

**యలమంచిలి :** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేద వాడికి సొంతింటి కల నేరవేరిందని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం ఉదయం యలమంచిలి పట్టణంలో యర్రవరం హైవే వద్ద ఇటీవలే నూతనంగా ప్రారంభించిన టిడ్కో గృహ సముదాయాన్ని ఆయన పరిశీలించారు. టిడ్కో గృహాల్లో ఉంటున్న లబ్ధిదారులందరితో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్ సమస్యల గురించి ప్రజలు తెలిపారు. గృహాల వద్ద మిగులు పనులు పూర్తి కావడానికి అధికారులు సహకరిస్తారని తెలిపారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా మహానేత చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క రూపాయికే టిడ్కో గృహాలు పొందిన మహిళలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రూ. 10 లక్షల ఆస్తిని పొందినట్లు చెప్పుకోవచ్చన్నారు. యలమంచిలి నేషనల్ హైవేను ఆనుకుని కోట్లు విలువ చేసే భూముల్లో సకల సదుపాయాలతో ప్రభుత్వం ఇళ్లను అభివృద్ధి చేసి అందజేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించారని ప్రసన్నకుమార్ తెలిపారు. పేదల సొంతింటి కల సీఎం జగన్ వల్లే నెరవేరిందన్నారు. మహిళలంతా రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తోడ్పడాలని కోరారు. మహానేత జయంతి రోజున లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

అనంతరం గృహ సముదాయంలో మహిళలతో కలిసి ప్రసన్నకుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరయ్య, కౌన్సిలర్లు పడాల కావ్య, టిడ్కో ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దారిదోపిడీ కేసులో ఐదుగురు అరెస్టు

**ఎస్.రాయవరం:** మండలంలోని చెల్లాపురం సమీపంలో దారిదోపిడీకి పాల్పడిన కేసులో ఐదుగురు యువకులను అరెస్టు చేసినట్టు నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ ఎస్ రాణా తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా నిందితుల్లో ఒకరు నక్కపల్లి రాజేష్‌తో పరిచయం పెంచుకుని రెండు రోజుల క్రితం రాత్రి 11 గంటల సమయంలో చెల్లాపురం జంక్షన్‌కు రప్పించాడు. అక్కడకు రాగానే అతడు మెడపై కత్తి పెట్టి బెదిరించి జేబులో ఉన్న రూ.2 వేలు, మొబైల్ తీసుకున్నారు. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయగా నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. నిందితులది దార్లపూడి, ఏటికొప్పాక గ్రామాలు. కేసులో కీలకం వ్యవహరించిన కానిస్టేబుళ్లకు ప్రోత్సాహకం అందించి అభినందించారు. సీఐ నారాయణరావు, ఎస్ఐ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని రైతు మృతి

**యలమంచిలి :** ఈ పొలం పనుల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా రైతు రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడు కలిగట్ల నూకరాజు (40) యలమంచిలి మండలం పీఎస్ఆర్ పేట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తుని రైల్వే ఎస్ఐ షేక్ అబ్దుల్ మారుఫ్ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పొలంలో ఎరువులు జల్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు తెలుసుకున్నారు. తుని ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాన్ని భద్రపరిచనట్లు ఎస్ఐ తెలిపారు.

## జగనన్న పాలనలో ప్రజల చెంతకే అన్ని సేవలు



తెనుగుపూడిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బూడి, కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- కలెక్టర్ రవి పట్టాన్ శెట్టితో కలిసి దేవరాపల్లిలో సుడిగాలి పర్యటన

**దేవరాపల్లి:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే అన్ని సేవలందుతున్నాయని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కలెక్టర్ రవి పట్టాన్ శెట్టితో కలిసి దేవరాపల్లి మండలంలో శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ముషిడిపల్లిలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. కాశీపురంలో రూ. 20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. దేవరాపల్లి సహకార సొసైటీ సభ్యుడు చిటిమిరెడ్డి వెంకటరావు ఇటీవల మరణించడంతో అతడి భార్య నారాయణమ్మకు రూ.లక్ష బీమా చెక్కు అందజేశారు. దేవరాపల్లిలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీవో భవనాన్ని, నాడు-నేడులో ఆధునికీకరించిన పీహెచ్‌సీని పరిశీలించారు. గరిశింగి పంచాయతీ శివారు గిరిజన గ్రామం చింతలపాలెంలో గిరిజనులతో మమేకమయ్యారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం తెనుగుపూడిలో నూతన సచివాలయం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, నియోజకవర్గ పరిశీలకుడు ఉరుకుటి అప్పారావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైస్ ఎంపీపీలు చింతల బుల్లి లక్ష్మి పాల్గొన్నారు.

## సుందరకోటలో సినిమా షూటింగ్ సందడి



సుందరకోట సమీపంలో ఎత్తయిన కొండపై సినిమా చిత్రీకరణ

**నాతవరం:** మండలంలో సుందరకోట కొండలపై గత మూడు రోజులుగా సినిమా చిత్రీకరణ జరుగుతోంది. డైరెక్టర్ గవిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందుతున్న 'ఏజెన్సీ'చిత్రానికి సంబంధించి పలు సన్నివేశాలను వివిధ ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్నారు. తొలి మహిళా ఆర్ట్ డైరెక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో రూపొందించిన చక్కటి సెట్లలో ఈ చిత్రీకరణ జరుగుతోంది. హీరో అదర్స్ బాలకృష్ణ, ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, బెనర్జీ, జోగి బ్రదర్స్‌పై దర్శకుడు శనివారం పలు సన్నివేశాలు చిత్రీకరించారు. ఉమ్మడి రాష్ట్రంలో 30 ఏళ్ల కిందట ఈ ప్రాంతంలో గిరిజనుల స్థితిగతులు ఎలా ఉండేవో.. కాలానుగుణంగా వారిలో వస్తున్న మార్పులు, గంజాయి సాగు వల్ల గిరిజన కుటుంబాలు పడే బాధలు ప్రధానాంశంగా చిత్రం రూపొందుతున్నట్లు తెలుస్తోంది. నాతవరం కొండలపై జరుగుతున్న తొలి సినిమా షూటింగ్ ఇదే కావడంతో స్థానికులు షూటింగ్ చూసేందుకు ఆసక్తిగా వస్తున్నారు.

## గంజాయి నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం



వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా

**నర్సీపట్నం:** గంజాయి కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఏఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా తెలిపారు. నర్సీపట్నం రూరల్ సర్కిల్ పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను గొలుగొండ పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. సుమారు రూ.12 లక్షలు విలువ చేసే 24 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. చింతపల్లి మండలం, బైలుకించంగికి చెందిన బాపని రవికుమార్ (27) ఒడిశాలోని రాళ్లగెడ్డ పోడు భూముల్లో గంజాయి పండించి తనకి తెలిసిన వారికి అమ్ముతుంటాడన్నారు. రవికుమార్ వద్ద గంజాయి కొని తరలిస్తున్న సత్యసాయి జిల్లా బసవన్నపురం గ్రామానికి చెందిన కగారి చైతన్యకుమార్, కురువ శంకరయ్య మోటార్ బైక్‌పై గంజాయి తీసుకెళ్తుండగా ఏటిగైరంపేట వద్ద తమ సిబ్బంది పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తులతో పాటు అమ్మిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. వారి వద్ద నుంచి ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లు సీజ్ చేశామన్నారు. రూరల్ సీఐ రమణయ్య, గొలుగొండ ఎస్సై నారాయణరావు పాల్గొన్నారు.

## వడ్డాదిలో డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి

- ప్రారంభానికి సిద్ధం



ప్రారంభానికి సిద్ధమైన డైవర్షన్ రోడ్డు

**బుచ్చెయ్యపేట:** భీమునిపట్నం-నర్సీపట్నం (బీఎన్) ఆర్అండ్‌బీ రహదారిలో వడ్డాది వద్ద డైవర్షన్ రోడ్డు పనులు పూర్తయ్యాయి. రెండు రోజుల్లో ఈ రోడ్డును ప్రారంభించి వాహనాలను అనుమతించడానికి అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. వడ్డాది పెద్దేరు నదిపై ఉన్న వంతెన ఇటీవల వర్షాలకు కూలిపోయింది. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టిల కృషితో డైవర్షన్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.కోటి 10 లక్షలు మంజూరు చేసింది. కూలిన వంతెన పక్కనే కొత్తగా డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. శిథిల వంతెనను తొలగించి కొత్తగా వంతెన నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## క్లుప్తంగా

### నేడు రాష్ట్ర స్థాయి బీసీ సదస్సు



ఎంపీ సత్యవతికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న కుమార్‌స్వామి

అనకాపల్లిటౌన్: స్థానిక విజయరెసిడెన్సీలో ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర స్థాయి బీసీ సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బీసీ అసోషియేషన్ ఇన్‌ఛార్జ్ ఆడారి కుమారస్వామి అన్నారు. శనివారం స్థానిక ఎంపీ కార్యాలయంలో ఎంపీ సత్యవతికి సదస్సు ఆహ్వానపత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం, బీసీ ఐక్యత, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, జనగణన విభజన వంటి అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశానికి రాష్ట్రంలో వివిధ సంఘాల నాయకులు విచ్చేస్తారని తెలిపారు.

### రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్‌కు వినతి



పఠాన్‌కు వినతిపత్రం అందిస్తున్న వీరుయాదవ్

అనకాపల్లిటౌన్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్‌పఠాన్‌ను స్థానిక బృందావనం లాడ్జిలో శనివారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమసంఘ వ్యవస్థాపకుడు పాత్రుపల్లి వీరుయాదవ్ కలిసి కోరారు. ఈ మేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి జిల్లాలో సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కరణం శివ, చవ్వాకుల త్రినాథ్, ముక్కా గణేష్ పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

కశింకోట : ఉగ్గినపాలెం ఐఓసీ బంకు వద్ద శనివారం గుర్తు తెలియని 55 ఏళ్ల వ్యక్తి మృతి చెందినట్టు ఎస్ఐ ఎ.ఆదినారాయణరెడ్డి శనివారం తెలిపారు. ఆ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండగా గుర్తించిన వీఆర్వో పరవాడ నాయుడు హైవే అంబులెన్స్‌లో అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారన్నారు. అక్కడ వైద్యుడు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్టు తెలిపారన్నారు. అతని వివరాల కోసం వీఆర్వో విచారణ జరిపినా తెలియలేదన్నారు. ఈ మేరకు వీఆర్వో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతునట్టు ఎస్ఐ తెలిపారు.

### అనకాపల్లి సినిమాలు

| | |
|---|---|
| రుద్రంగి | : రాజా |
| టక్కర్ | : సత్యనారాయణ స్క్రీన్-1 |
| ఇద్దరు | : సత్యనారాయణ స్క్రీన్-2 |
| ఈ నగరానికి ఏమైంది? (మార్నింగ్,మ్యాటీ్న) | |
| రంగబలి | : షిర్డిసాయి |
| అశ్విన్స్ | : పర్తిసాయి |
| ఇన్సిడియస్ ద రెడ్ డోర్ | : వెంకటేశ్వర |
| భాగ్ సాలే | : శ్రీసత్య |
| సామజవరగమన | : రామచంద్ర |

### బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 150 బెల్లం దిమ్మలు వచ్చాయి.

| దిమ్మల రకం | కనిష్ట ధర | గరిష్ట ధర |
|---|---|---|
| మొదటి రకం | ---- | ---- |
| రెండో రకం | 4,040 | 4,230 |
| మూడోరకం | 3,060 | 4,060 |

### రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 80 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-7 యూనిట్లు, ఏ నెగిటివ్-1 యూనిట్, బీ పాజిటివ్-36 యూనిట్లు, బీ నెగిటివ్-1 యూనిట్, ఒ పాజిటివ్-27 యూనిట్లు, ఒ నెగిటివ్-4 యూనిట్లు, ఏబీ పాజిటివ్ 4 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్ బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

### గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 397 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారికి 354 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ (ఫోన్‌నంబర్9441108144)ని సంప్రదించవచ్చు.



# ఆరోగ్యశ్రీ ప్రదాత డాక్టర్ వైఎస్సార్

- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- సేవా కార్యక్రమాలతో ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు, అభిమానులు



నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దాడి రత్నాకర్, కార్పొరేటర్లు నీలిమ, లక్ష్మీసౌజన్య



గవరపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దాడి రత్నాకర్, కార్పొరేటర్లు కొణతాల నీలిమ, పీలా లక్ష్మీసౌజన్య



అనకాపల్లి రింగ్‌రోడ్డులోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అమర్‌నాథ్ తదితరులు



ఎరుగుబజార్ జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అనకాపల్లిటౌన్: దేశంలోనే మొట్టమెదటిసారిగా ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టిన ఘనత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికే చెందుతుందని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక జీవీఎంసీ 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో గవరపాలెం అగ్గి మర్రిచెట్టు వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానిని పాలాభిషేకం చేశారు. రింగ్‌రోడ్డు డీవీఆర్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి ఆయన శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉపయోగించుకుని నేడు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళుతున్నారని ఆయన చెప్పారు. ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్సార్ ప్రవేశపెట్టారని దానిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరింత మెరుగుపరిచి ప్రతి విద్యార్థికి వర్తించేలా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. 108, రైతులకు ఉచితవిద్యుత్, వృద్ధులకు పెన్షన్‌కానుక వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వైఎస్సార్ ఎన్నో కష్టాలను ఓర్చి పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకుని ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని ఆయన చెప్పారు. ఆయన ఆశయసాధనలో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా సంకల్పయాత్రను చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజలకు రైతు భరోసా, అమ్మ ఒడి, చేయూత, జగనన్న సురక్ష, ప్రతి ఒక్కరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పాలనలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కార మార్గాలను చూపుతున్నారని ఆయన చెప్పారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని దాడి రత్నాకర్ కేక్‌కట్ చేసి, నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, పార్టీ నేతలు కర్రి దివాకర్, బొడ్డపాటి రాజారావు, మళ్ల రాజా, కోటిపల్లి జేజిబాబు, దాడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

**సమష్టి కృషితో రైతులకు ఆధునిక పరిజ్ఞానం**

అనకాపల్లిటౌన్ : రైతులు వ్యవసాయాభివృద్ధిలో ఆధునిక పరిజ్ఞానాన్ని సమష్టి కృషితోనే అందిపుచ్చుకోవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధనా సంచాలకుడు డాక్టర్ పి.వి.కె.జగన్నాథరావు అన్నారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో రైతు దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి వ్యవసాయంలో యాంత్రీకరణ ద్వారా కూలీల కొరతను అధిగమించి ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. అధిక ఖర్చుతో కూడిన యంత్ర పరికరాలను రైతులు సంఘటితంగా మాత్రమే సొంతం చేసుకోగలరని ఆయన చెప్పారు. వ్యవసాయ మార్కెటింగ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీవో) పాత్ర కీలకంగా మారుతుందని, ఎఫ్‌పీవోలకు ప్రభుత్వాలు, బ్యాంక్‌లు అందిస్తూ, ఆర్థిక సహకారాన్ని ఉపయోగించుకుని వ్యవసాయ మార్కెటింగ్‌ను బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు. జలయజ్ఞం ద్వారా వైఎస్సార్ రైతులకు చేసిన సేవలను ఆయన వివరించారు. ప్రతి వ్యక్తి చిరుధాన్యాల పంటలపై ఆసక్తి చూపుతున్నారని, రైతులు చిరుధాన్యాలు పంటలపై దృష్టి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయంతో ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులకు రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్ఞాపికలు, వరి, చోడి, జీవ ఎరువులను అభ్యుదయ రైతులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కె.వి.రమణమూర్తి, డి.ఆదిలక్ష్మి, విశాలాక్షి, రామలక్ష్మి, డి.ఉమామహేశ్వరరావు, ముకుందరావు, రైతులు పాల్గొన్నారు.



రైతు దినోత్సవం సందర్భంగా వైఎస్సార్‌కు నివాళులర్పించిన ఏడీఆర్ జగన్నాథరావు

**పెరుగు బజార్ జంక్షన్ వద్ద...**

వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక పెరుగబజార్ జంక్షన్ వద్ద జగనన్న సచివాలయాల కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను గురించి వివరించారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



తుమ్మపాలలో మొక్కలు నాటుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**తుమ్మపాల, గోపాలపురంలో వైఎస్సార్ జయంతి**

అనకాపల్లి రూరల్: మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తుమ్మపాలలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బొజ్జన్న కొండకు వెళ్లే మార్గంలో రహదారి పక్కన మొక్కలు నాటారు. అంతకు ముందు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దంతులూరి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రానికి వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. తన పదవీ కాలంలో పేదల సంక్షేమానికి ఎనలేని కృషి చేసి వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు.

**రైతు బాంధవుడు వైఎస్సార్**

గోపాలపురంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఎంపీపీ గొర్లి సూరిబాబు పాల్గొని రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రైతు బాంధవునిగా,పేదల పెన్నిధిగా పేరొందిన వైఎస్సార్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలను ఎంపీపీ గుర్తు చేశారు. కార్యక్రమంలో జెర్రిపోతుల కృష్ణ, జెర్రిపోతుల శంకర్,కరణం రాజు, కరణం సత్తిబాబు,గొర్లి తాతారావు, పసుపులేటి రామకృష్ణ,సిగిరిశెట్టి కృష్ణ మోహన్, కిషోర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కశింకోట మండలంలో...**

కశింకోట : కశింకోటలో శనివారం మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ ప్రధాన రహదారిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హైస్కూలు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ మంత్రి జయరజని, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, ఆర్ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు నడిపల్లి నాయుడు, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు. కన్నూరుపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ శివ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తాళ్లపాలెం కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఎస్ పేటలో వైఎస్సార్ విగ్రహానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్ పూలమాల వేసి నివాళులర్పించారు. జమాదులపాలెంలో వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి కరక శేషు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉగ్గినపాలెం, తీడ, లాలంకొత్తూరు, అచ్చెర్ల, నూతలగుంటపాలెం, నరసింగబిల్లి, తేగాడ, తదితర గ్రామాల్లో కూడా వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి నివాళులర్పించారు.



గోపాలపురంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సూరిబాబు, నాయకులు

**పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు**

తుమ్మపాల : మండలంలో మహానేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పట్టణంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బొండా శంకరరావు ఆధ్వర్యంలో పేదలకు 250 భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశాది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, సచివాలయాల ఇంచార్జి కొణతాల మురళి, ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్మూర్తి, కడిమిశెట్టి సతీష్ పేదలకు భోజనం ప్యాకెట్లను అందించారు.

- శంకరం గ్రామంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో సర్పంచ్ పసుపులేటి లక్ష్మి రామకృష్ణ, కోడూరులో సర్పంచ్ లక్ష్మి, అక్కిరెడ్డిపాలెంలో పీఏసీఎస్ డైరెక్టర్ నారపిన్న ప్రసాద్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచిపెట్టారు.
- మార్టూరులో సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు, ఎంపీటీసీ మిద్దే రాజచంద్రరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు.
- పట్టణంలో ఉత్తరాంధ్ర చర్చా వేదిక ఆధ్వర్యంలో కరెంటు ఆఫీసు సమీపంలో బుద్ధ రాజేష్ ఆఫీసులో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ప్రముఖ న్యాయవాది దాడి రాంప్రసాద్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఘోషా ఆసుపత్రిలో గర్భిణులకు రొట్టెలు పంపిణీ చేశారు.
- పట్టణంలో వేల్పుల వీధి సర్వకామదాంబ పార్కు వద్ద వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించి పేదలకు స్వీట్లు పంపిణీ చేసారు.
- మండలంలో కొండుపాలెం, గొలగాం, రేబాక, సీహెచ్ఎన్ అగ్రహారం, పాపయ్యపాలెం, మామిడిపాలెం, మాకవరం గ్రామాల్లో వైఎస్సార్ జయంతి ఘనంగా జరిపారు.



కశింకోటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు



తాళ్లపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు



బొండా శంకరరావు ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు అందిస్తున్న మంత్రి గుడివాడ



గోపాలపురంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలతో నివాలర్పిస్తున్న ఎంపీపీ సూరిబాబు



మార్టూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు



వేల్పులవీధిలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న జాజుల రమేష్



శంకరంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళు లర్పిస్తున్న సర్పంచ్ పసుపులేటి లక్ష్మిరామకృష్ణ

## అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరం న్యాయం చేయాలి

తుమ్మపాల: అగ్రిగోల్డ్ బాధితలకు సత్వరమే డిపాజిట్లు చెల్లించి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్,ఏజెంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ ప్రజల నుంచి రూ.వేలకోట్లు దోచేసిందని, ప్రభుత్వం కొంత మేర స్పందించినప్పటికీ, బాధితులకు పూర్తి న్యాయం చేయాలన్నారు. అసోసియేషన్ 9 ఏళ్ల పాటు పోరాడి రూ.906 కోట్లను రూ.10, 20 వేల లోపు పేద డిపాజిట్ దారులకు ఇప్పించామన్నారు. రూ.20 వేలు ఆపై డిపాజిట్ చేసిన 10 లక్షల మందికి రూ.30.80 కోట్ల మేర రావాల్సి ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 14 లక్షల మంది డిపాజిట్ దారులకు రూ.1183 కోట్లు చెల్లించే భాధ్యత తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని హామీ మేరకు న్యాయం చేయాలన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్‌లో నిర్ణయించే పోరాటాలకు ప్రతి బాధితుడు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, జిల్లా అధ్యక్షుడు కరణం మాణిక్యాలరావు, గైరవ అధ్యక్షుడు వై.ఎస్.భద్రం, ప్రధాన కార్యదర్శి మెల్లేటి గోపాలరమణ, అఖిల పక్షం నాయకులు బొల్లిశెట్టి శ్రీనివాసరావు, బాలెపల్లి వెంకటరమణ, కోటీశ్వరరావు, హరిబాబు , సూదికొండ మాణిక్యాలరావు, దూలం గోపి పాల్గొన్నారు.



అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు

### గాయపడ్డ ట్రాక్టర్ డ్రైవర్ మృతి

అనకాపల్లిటౌన్ : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డిన ట్రాక్టర్ డ్రైవర్ ముత్యాల లోవరాజు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్టు రూరల్ ఎస్ఐ సీహెచ్.నరసింగరావు చెప్పారు. వివరాలివి. కశింకోట మండలం బయ్యవరం గ్రామానికి చెందిన లోవరాజు శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో అనకాపల్లి మండలం సంపత్‌పురం వద్ద ట్రాక్టర్ ఇటుక లోడ్ చేసుకుని వేగంగా బయ్యవరం వెళుతుండగా సంపత్‌పురం వద్ద అదుపు తప్పి ట్రాక్టర్ పడిపోవడంతో లోవరాజుకు తీవ్ర గాయపడ్డాడు. అతనిని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్య కోసం విశాఖకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్టు ఎస్ఐ చెప్పారు. మృతుడి భార్య నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

### నాగులాపల్లి సబ్‌సెంటర్ తనిఖీ



నాగులాపల్లి సబ్‌సెంటర్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్

మునగపాక: నాగులాపల్లి సబ్ సెంటర్‌ను శనివారం అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎ.హేమంత్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో అందిస్తున్న సేవలతో పాటు 105 రకాలకు సంబంధించిన మందులు, రికార్డులు పరిశీలించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు, వెక్టర్ కంట్రోల్ కార్యక్రమంపై ఆరా తీశారు. ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో గర్భిణులు, పిల్లల నమోదు వివరాలు, వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని డ్రైనేజీలను పరిశీలించారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సీజన్‌లో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు.

## 'సీపీఎస్ స్థానంలో జీపీఎస్ అమలు సరికాదు'



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నబ్బాయ్

అనకాపల్లిటౌన్: సీపీఎస్ స్థానంలో జీపీఎస్ అనే పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించడం సరికాదని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శనివారం యూటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసిన జీపీఎస్‌లో కొత్తదనం ఏమీలేదని, టీపీఎస్ విధానంలో ఉద్యోగికి చివరివేతనలో సగభాగం పెన్షన్‌గా ఇస్తారన్నారు. ఉద్యోగి ఎలాంటి చందా చెల్లించనవసరం లేదని కాబట్టి మాకు టీపీఎస్ మాత్రమే కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, మహిళా ఉపాధ్యక్షులు జి.గాయత్రి, కోశాధికారి జోగా రాజేష్, జిల్లా కార్యదర్శులు పి.చంద్రరావు, శేషుబాబు, రమేష్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సరికొత్త ప్రచారం

అనకాపల్లిటౌన్ : ద్విచక్ర వాహనాలపై స్పీడ్ డ్రైవింగ్ చేయడంతో ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని ట్రాఫిక్ సీఐ టి.శ్రీను అన్నారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలో బీఆర్టీ కాలనీకి చెందిన పెయింటర్ విల్లూరి నవీన్ రాసిన హెల్మెట్ పెట్టుకో...అనే సరికొత్త పాటను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణకు చెందిన బొలిపల్లి వీరన్నగౌడ్, నక్కపల్లికి చెందిన సాయిప్రకాష్ సంగీతం అందించగా, పాటను యూసీస్‌రాజు పాడడం జరిగిందని సీఐ చెప్పారు. ఈ సాంగ్‌ను పట్టణ పరిధిలో వివిధ షాపింగ్‌మాల్స్, ప్రధాన ప్రాంతాల్లో వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జె.రమేష్ పాల్గొన్నారు.



సరికొత్త పాటను ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీను

## దోమల నివారణపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లిటౌన్ : వాతారణంలో మార్పుల కారణంగా ప్రజలు వివిధ రకాలైన వ్యాధుల బారిన పడకుండా ప్రత్యేక దృష్టి సాధించాలని జీవీఎంసీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎస్.ఎస్.రవి, మలేరియా విభాగం ఇన్స్పెక్టర్ సీహెచ్.గణేష్ చెప్పారు. స్థానిక పూడిమడక రహదారిలో సత్యదేవ్ ఆస్పత్రి ఏరియాలో దోమల మందును శనివారం పిచికారి చేశారు. కాలువల్లో చెత్తను వేయడం వల్ల నీరు నిలిచిపోయి దోమలకు నిలయంగా మారి, వ్యాధులు ప్రబబలడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు బొడ్డేడ కిరణ్, మహాలక్ష్మినాయుడు, మళ్ల పృధ్వి, భోగలింగస్వామి పాల్గొన్నారు.



సత్యదేవ్ ఆస్పత్రి ఏరియాలో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్న జీవీఎంసీ సిబ్బంది

## ఆధ్యాత్మిక చింతనతోనే మనఃశాంతి



కశింకోటలో రాజయోగ ఉపాధ్యాయుడు, ఆధ్యాత్మిక సాధకుడు మంజునాథ్‌బాయిని సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి

కశింకోట : ఆధ్యాత్మిక చింతనతోనే మనఃశాంతి కలుగుతుందని రాజ యోగ బోధకుడు, ఆధ్యాత్మిక సాధకుడు బి.కె. మంజునాథ్ బాయి అన్నారు. కశింకోటలో వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి ఇంటి వద్ద శనివారం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిస్వార్థంతో సేవ చేస్తూ సమాజ అభివృద్ధికి దోహదపడాలన్నారు. మనఃశాంతి లేని పనులు చేయరాదని ఉద్బోధించారు. అంతకుముందు బ్రహ్మకుమారీల కేంద్రానికి మేళ తాళాలతో మంజూనాథ్‌ను ఆహ్వానించి తీసుకు వచ్చి సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు, బ్రహ్మ కుమారిలు విద్య, లక్ష్మి, గణేష్,సేవకుడు భీమరశెట్టి ముసిలినాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు.